## 91 క్రీస్తునకు స్తుతి

రా – శహన తా – ఆది

నా రక్షకా యేసునాథ ఇమ్మానుయేలు – ఘోర పాపుల పాప భార విమోచక ॥నా రక్షకా॥

1. నిత్యకాలమునందు – నిజమైన దేవుని = సత్యవాక్యమై యున్న – స్వామి నిన్నుతియింతు ॥నా రక్షకా॥
2. సర్వ లోకంబులను – సత్యవాక్యమై యుండి = నిర్వహించిన దేవుని – నిజబాహువా స్తుతింతు ॥నా రక్షకా॥
3. దేవజనులకు – సువార్త దెలుప నభిషేకంబు =పూని నొందిన దేవపుత్రుడ నుతియింతు ॥నా రక్షకా॥
4. దేవ మహిమ ప్రకాశ – దీనరక్షక మాను = ష్యావతారము దాల్చి – యావదాజ్ఞల దీర్చిన ॥నా రక్షకా॥
5. పావనాద్భుతుడవై – పరమ జ్ఞానము దెల్పిన = దేవస్వభావ ముద్ర – దేదీప్యుడా స్తుతింతు ॥నా రక్షకా॥
6. పాపాత్ములను గావ – శాపభారము క్రింద = నోపికతో నిల్చి – ప్రాపు జూపిన ప్రభువా ॥నా రక్షకా॥
7. ఈ వసుధను ప్రేమ – నెసగునట్లుగ జూపి =చావు గెల్చిన సర్వ సామర్థ్యుడా స్తుతింతు ॥నా రక్షకా॥
8. ఘన దేవుని కుడి పార్శ్వమున – గూర్చుండి విజ్ఞప్తి = నొనరించు నా యేసు – వినయ స్తోత్రంబిదిగో ॥నా రక్షకా॥

– తిరుకోవళ్లూరి స్టీవెన్

## 92 యేసు శరణు

రా – జంఝూటి తా – ఆది

యేసు పదాంబుజ శరణం – నర – దోష మహాంబుధి – హరణం = యేసే మార్గము యేసే సత్యము – యేసే జీవము యేసుకు – శరణం॥

1. దేవకుమారశరణం – నర – జీవప్రదాత – శరణం = దేవదేవ జగదావతారమము – బ్రోవరావె ప్రభు నీవే–శరణం ॥





2. పాపవినాశక శరణం – నర శాపవిమోచక – శరణం = పావనాత్మ భవదీయ ప్రాణమిడి – ప్రాపువైతివో ప్రభువా–శరణం
3. పరమపురుషుడా శరణం – ఓ – నిరుపమప్రేమడ – శరణం = మరణ మొంది మరి మృత్యుంజయుడై – పరమున జరిగిన ప్రభువా–శరణం॥
4. నీతిపూర్ణమా శరణం – జగ – జ్యోతి రత్నమా – శరణం – జాతిభేదరాహిత్యుడ హితుడా – నీతిప్రబోధక నీవే–శరణం
5. తేజోమూర్తికి శరణం – విభ్రాజిత కీర్తికి – శరణం = రాజరాజ యో భారత రాజ్య – ప్రజాత్మ రక్షక ప్రభువా – శరణం

– చెట్టి భానుమూర్తి

## 93 యేసు దీనదయాళుడు

రా – మాయామాళవగౌళ తా – ఆది

దేవాత్మ జయో దీనదయాళూ పావనాత్మ – మము బ్రోచితహో – నీవే గదా మా – నిజరక్షణకై జీవమీయ ధర – జేరితహో॥

1. సుగుణాత్ములలో – సుగుణము నీవే నిగమము లెరుగని – నీతివహో = సుజనాత్ముల కిల – సుజ్ఞానాత్మవు – సవినయ భక్తికి సారమహో॥
2. పేదలలో నిరు – పేదవు నీవే సాధులలో ఘన – సాధువహో = మోదమలర మా – ముక్తిని గూర్చిన సాధు పేదజన సోదరహో॥
3. దీనాత్ములలో – దీనుడవై భవదీయ దయారస – ధారలహో = దినదిన మొసగిన – దేవాత్మజ యిమ్మాను యేలు వం – దనములహో॥
4. పరమ పూజ్యుడా – పరిమిత ప్రేమాభరితుడ సంస్థవ – పాత్రుడహో = నిరతము నిన్నేమరక – నుతిం – చెద నరజన గణముల – నేస్తడహో॥

– చెట్టి భానుమూర్తి

## 94 యేసునకు సమానులెవరు?

రా – శంకరాభరణము తా – ఆది

సమానులెవరు ప్రభో – నీ – సమానులెవరు ప్రభో =సమస్త మానవ – శ్రమాను భవమున్ – సహించి వహించి – ప్రేమించగల నీ ॥సమాను॥